nighavaartha@gmail.com

# నిఘా వార్త

సంచలన దినపత్రిక

## జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్-2కె18

కాకినాడ, ఫిబ్రవరి 23 (ఏ.ఎన్.ఎన్) : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఫిబ్రవరి 24, 25తేదీలలో ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్ మరియు ఈసిఈ విభాగాల వారు జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్-2కె18ను నిర్వహిస్తున్నారు. ఈఈఈ ఫెస్ట్‌ను ఎన్‌కర్సో-18, సివిల్ ఇంజనీరింగ్ ఫెస్ట్‌ను సౌథ-18, ఈసిఈ ఫెస్ట్‌ను ఎస్పార్బ్-18గా వ్యవహరిస్తారు. ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫెస్ట్‌లో విద్యార్థులు పేపర్ ప్రజంటేషన్‌లు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్ట్స్, పోస్టర్ ప్రజంటేషన్స్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించబోతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఫెస్ట్‌లో విద్యార్థులు పేపర్ ప్రజంటేషన్స్, మోడల్ మేకింగ్, పోస్టర్ ప్రజంటేషన్స్, మోడల్ ఎగ్జిబిషన్, బిగ్ గాడ్జెట్ క్రూయిజ్, మూవీ మేకింగ్, సౌథ కాన్ఫరెన్షియా, వర్క్‌షాప్‌లు మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తారు. సౌథ కాన్ఫరెన్షియా వర్క్‌షాప్‌లో పోలవరం ప్రాజెక్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.బాలకృష్ణమూర్తి అతిథి ప్రసంగం ఇస్తారు. అలాగే ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఫెస్ట్‌లో విద్యార్థులు లెర్నెక్స్, ఐఓటి క్లౌడ్ రోబోటిక్స్, గో సోలార్, పిసిబి డిజైన్, క్వాడ్‌బాట్, సిక్స్త్ సెన్స్ రోబోటిక్స్, మొబైల్ మేకింగ్, సర్క్యూట్రిక్స్, ఎక్స్‌ప్రెస్ (పేపర్), ఎగ్జిబిట్ (పోస్టర్), ఎగ్జిబిట్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఫెస్ట్‌లో పాల్గొనుటకు ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు మొదలగు వారు విచ్చేస్తారని స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు తెలిపారు.

## లక్ష్మీశిరీషకు డాక్టరేట్



కాకినాడ, ఫిబ్రవరి 23 (ఏ.ఎన్.ఎన్) : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.లక్ష్మీ శిరీష గారి సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ & పెర్‌ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆల్గోరిథమ్ ఫర్ ఇమేజ్ స్టెగనోగ్రఫీ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. బి.లక్ష్మీ శిరీష తన సిద్ధాంత వ్యాసాన్ని అనంతపురంలోని జెఎన్‌టి యూనివర్శిటీ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసకుమార్ మరియు గుంటూరు జిల్లా బాపట్లలోని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.చంద్రమోహన్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.లక్ష్మీ శిరీష విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## మూర్తికి డాక్టరేట్



కాకినాడ, ఫిబ్రవరి 23 (ఏ.ఎన్.ఎన్) : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.ఎస్.ఎన్.మూర్తి సిద్ధాంత వ్యాసం "స్టడీ ఆఫ్ ద డైనమికల్ బిహేవియర్ ఆఫ్ సర్టెయిన్ నాన్ లీనియర్ బయో మ్యాథమెటికల్ మోడల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు గణిత విభాగంలో లభించినది. బి.ఎస్.ఎన్.మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని హైదరాబాద్ జెఎన్‌టియుహెచ్‌లోని జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గణిత విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.ఎం.ఎ.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.ఎస్.ఎన్. మూర్తి తూర్పుగోదావరి జిల్లా సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ (హెచ్‌బిఎస్) విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.